క్లుప్తంగా

ఎమ్మెల్సీ రఘురాజుకు కోలగట్ల సంఘీభావం



ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోసారి ఎన్నిక వ్వాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తలపెట్టిన పాదయాత్రకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సంఘీభావం తెలిపారు. ఇందుకూరి పాదయాత్ర సోమవారం నాటికి ఒంగోలు చేరుకోవడంతో కోలగట్ల అక్కడకు చేరుకుని రఘురాజుకు అభి నందనలు తెలిపారు. ఎంతో సాహసోపేతమైన తిరుమల పాదయాత్రకు ఉపక్రమించడం రఘురాజు గొప్పతనమని కొనియాడారు.

ఘంటసాలకు ఘనంగా నివాళులు



గుమ్చీ వద్ద ఘంటసాల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఘంటసాల కళాపీఠం ప్రతినిధులు

విజయనగరం టౌన్: ఘంటసాల 101వ జయంతిని పురస్కరించుకుని ఘంటసాల స్మారక కళాపీఠం ఆధ్వర్యంలో సోమవారం గుమ్చీ వద్ద గల ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి నివాళులర్పించారు. సాయంత్రం ఆర్యసోమయాజుల కాశీప తిరావు భవనంలో ఉన్న ఘంటసాల పీఠం లో నిర్వహించిన ఘంటసాల సంగీత విభావరి ఆద్యంతం ఆహూతులను ఆకట్టు కుంది. కార్యక్రమంలో కళాపీఠం వ్యవస్థాప కులు ఎమ్.భీష్మారావు, గ్రంథి విష్ణుమూర్తి, ధవళ సర్వేశ్వరరావు, వైవీపీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పూసపాటిరేగ (నెల్లిమర్ల): సమస్యలు పరిష్క రించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు నల్లబ్యాడ్జీలతో సోమవారం విధులకు హాజర య్యారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు మంగలక్ష్మి, సెక్టార్ నాయకులు ఈశ్వరమ్మ, జయ, పైడిరాజు, తదితరులు వున్నారు.

చేపల వేటకు వెళ్లవద్దు..



కొండ్రాజుపాలెంలో మత్స్యకారులకు తుఫాన్‌పై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ బంగార్రాజు

భోగాపురం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల సముద్రం అల్లకల్లో లంగా ఉంటుందని.. ఇటువంటి పరిస్థితుల్లో చేపల వేటకు ఎవ్వరూ వెళ్లవద్దని తహసీల్దార్ చింత బంగార్రాజు సూచించారు. సముద్రతీర ప్రాంతాలైన ముక్కాం, చేపలకంచేరు, కొం డ్రాజుపాలెం గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించి మత్స్యకారులకు తుఫాన్ ప్రభావం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిషోర్, వీఆర్వోలు రామునాయుడు, లక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి..

• ఎంపీపీ మామిడి అప్పలనాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావం వల్ల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో గ్రామ పం చాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, తుఫాన్ ప్రభావం రైతులపై ఎక్కు వగా ఉంటుందన్నారు. ఇప్పటికే మండలంలో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయ న్నారు. ధాన్యం తడిసిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే భారీ వర్షాలు కురిస్తే విద్యార్థులు ఇబ్బంది పడకుం డా పాఠశాల ఉపాధ్యాయులను అప్రమత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ డి.తిరుపతినాయుడు, తదితరులు పాల్గొ న్నారు.

హరహర మహాదేవ..



పూసపాటిరేగ శివాలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు



పశుపతినాథేశ్వర స్వామి ఆలయంలో స్పటిక లింగానికి పాలాభిషేకం చేస్తున్న అర్చకుడు

కార్తీకమాస మూడో సోమవారం సందర్భంగా శివాలయాల్లో శివనామస్మరణ మార్మోగింది. పల్లెలు, పట్టణాల్లోని శివాలయాలన్నీ వేకువజాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. స్వామిని దర్శించుకోవడానికి భక్తులు బారులుతీరారు. మహిళా భక్తులు ఆలయాల ధ్వజస్తంభాలు, తులసికోటల వద్ద దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు భక్తుల గోత్రనామాలతో పూజలు జరిపించగా.. వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కొన్ని చోట్ల ప్రసాదం పంపిణీ చేయగా.. మరికొన్ని చోట్ల అన్నదానాలు చేపట్టారు.

– విజయనగరం/నెల్లిమర్ల/ సాక్షి ఫొటోగ్రాఫర్ నెట్‌వర్క్



విజయనగరం: అయ్యకోనేరు దక్షిణగట్టులో ఉమారామలింగేశ్వరునికి పూజలు చేస్తున్న అర్చకుడు మురపాక సందీప్ శర్మ



డెంకాడ: శివాలయంలో అభిషేకం చేస్తున్న అర్చకులు



పశుపతి నాథేశ్వర ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



భోగాపురం: భక్తులతో కిటకిటలాడుతున్న భోగాపురం శివాలయం



విజయనగరం: రింగురోడ్డు సింహాద్రినగర్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో కొలువైన శివలింగానికి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్న భక్తులు



ఆలయ ప్రాంతంలో భక్తుల తాకిడి



విజయనగరం టౌన్: భక్తులకు ప్రసాదవితరణ చేస్తున్న సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ రెయ్యి శంకర్ రెడ్డి

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

• వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి



భోగాపురం: రావాడ సచివాలయంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి

భోగాపురం: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని రావాడలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావాడ సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రావాడ సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలందరికీ పథకాల రూపంలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.19 కోట్లు అందజేయడం జరిగిందన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల ముందు నవరత్నాలాంటి పథకాలను మెనిఫెస్టోలో పెట్టి గడిచిన నాలుగున్నరేళ్లలోనే 99.5 శాతం అమలు చేశారని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగలంటే జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పురభుక్త పైడినాయుడు, దంతులూరి వాసుదేవరావు, సీతంనాయుడు, ఏపీఓ ఆదిబాబు, ఏపీఎం రమణ, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

• జగనన్న హయాంలో సంక్షేమం

పూసపాటిరేగ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి. అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొల్లాయివలస సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నకు అందరం అండగా నిలబడనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కంది వెంకటరమణ, తాడిశెట్టి బాబు, తదితరులు పాల్గొన్నారు.



పూసపాటిరేగ: కొల్లాయివలస సభలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల అప్పలనాయుడు, తదితరులు

‘సీ’ లాంగ్వేజ్‌లో నైపుణ్యం కీలకం



మాట్లాడుతున్న జేఎన్‌టీయూ జీవీ వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అకడమిక్ ఆడిట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేశ్వరరావు

విజయనగరం అర్బన్: సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ‘సీ’ లాంగ్వేజ్ కోర్సుల్లో నైపుణ్యం కీలకమని విద్యార్థులు ఆ దిశగా అధ్యయనం చేసుకోవాలని జేఎన్‌టీయూ జీవీ వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అకడమిక్ ఆడిట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.రాజేశ్వరరావు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని గాజులరేగలో గల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో ‘బూట్ క్యాంప్, హ్యాకథాన్’ అనే అంశంపై ఈ నెల 9వ తేదీ వరకు నిర్వహించనున్న సదస్సును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థికి కల్పన, పరికల్పన, రూపకల్పన, కార్యనిర్వహణ, కార్యసాధన వంటి వాటిపై మంచి పట్టు ఉండాలని సూచించారు. కాయిన్ సంస్థకు చెందిన ట్రైనర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఇంజినీరింగ్‌లో అన్ని విభాగాలకు సాఫ్ట్‌వేర్‌లో సమాన అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవడంలో విద్యార్థులంతా సఫలీకృతం కావడానికి ఇటువంటి ప్రోగ్రామ్స్ ఉపయోగ పడతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి, మొదటి సంవత్సరం విద్యార్థులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

వెలవెలబోయిన రైల్వేస్టేషన్

మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో పలు రైళ్లు రద్దుకావడం, మరికొన్ని రైళ్లు ఆలస్యం కావడంతో సోమవారం స్థానిక రైల్వే స్టేషన్ వెలవెలబోయింది. ఆలస్యంగా నడుస్తున్న రైళ్ల కోసం ప్రయాణికులు గంటల కొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికులకు రైళ్ల సమాచారం తెలియజేసేందుకు అధికారులు ప్రత్యేక సహాయ కౌంటర్ ఏర్పాటు చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం



రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్



రద్దయిన రైళ్ల వివరాలు



ప్లాట్‌ఫాంపై వేచి ఉన్న ప్రయాణికులు



నిర్మానుష్యంగా ప్లాట్‌ఫారాలు

తిరుమల మెడికవర్ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స



వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ తిరుమల ప్రసాద్

విజయనగరం ఫోర్ట్: తిరుమల మెడికవర్ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స నిర్వహించినట్లు డాక్టర్ కె. తిరుమల ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఒడిశా రాష్ట్రం దమన్‌జోడికి చెందిన పూల్ కుమారిదేవి అనే 69 ఏళ్ల వృద్ధురాలు తీవ్రమైన కడుపునొప్పితో నవంబర్ 29న ఆస్పత్రిలో చేరిందన్నారు. ఆమెకు వైద్య పరీక్షలు చేయగా గాల్‌బ్లాడర్‌లో 17 సెంటీమీటర్ల పొడవు, ఐదు సెంటీమీటర్ల వెడల్పు ఓ కణితి.. అందులో వందకు పైగా రాళ్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. దీంతో ఆమెకు శస్త్రచికిత్స చేసి గాల్‌బ్లాడర్ తొలగించామని చెప్పారు. సమావేశంలో తిరుమల మెడికవర్ ఆస్పత్రి సెంటర్ హెడ్ పద్మకుమార్, డాక్టర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు దుకాణాలు తెరవద్దు..

విజయనగరం:

మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఉన్న ఐడీఎస్ఎంటీ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న దుకాణాలు మంగళవారం తెరవవద్దని కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాన్ కారణంగా భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ఐడీయస్ఎంటీ కాంప్లెక్స్‌కు ఇబ్బందులు ఏర్పడవచ్చన్న ముందస్తు ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గతంలో కురిసిన వర్షాలకు షాపింగ్ కాంప్లెక్స్ గోడ కూలిపోయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతులు



లాటరీ విజేతకు బహుమతి అందజేస్తున్న జిల్లా ప్రజా రవాణాధికారి అప్పలనారాయణ

విజయనగరం అర్బన్: ఆర్టీసీ ప్రయాణికులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి సీహెచ్ అప్పలనారాయణ అన్నారు. సోమవారం స్థానిక డిపో ప్రాంగణంలో జరిగిన బహుమతుల ప్రదానంలో ఆయన మాట్లాడుతూ, వివిధ రూట్లలోని బస్సుల్లో ప్రయాణం చేసే వారికి లక్కీడిప్ నిర్వహించి, విజేతలను ఎంపిక చేస్తున్నామన్నారు. సింహాచలం రూటులో సీహెచ్.కృష్ణ, లక్ష్మి, భాస్కరరావు.. ఎస్‌కోట వయా జామి రూటులో ప్రసాద్, కొండమ్మ, పూజిత.. ఆంధ్ర రూట్‌లో మెరినా, సత్యవతి, పద్మ.. చీపురుపల్లి రూటులో భవాని, రాము, ఆదిలక్ష్మికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజరు బి.ఆదినారాయణ, ఎస్‌టీఐ పి.రామారావు, స్టేషన్ మేనేజర్ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగభద్రత కల్పించాలి



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

విజయనగరం పూల్‌బాగ్: కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలని ఏపీ సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బి. కాంతారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. గురువులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద యూనియన్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడు నెలల బకాయి జీతాలను వెంటనే చెల్లించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. అలాగే వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ధర్నా అనంతరం డీఈఓ బి. లింగేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బి. రవీంద్రబాబు, జిల్లా నాయకులు ఆర్.కరుణాకర్, బి. గోవింద్, ఉమాశంకర్, ఆర్. శ్రీనివాసరావు, వై.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వితరణ

విజయనగరం అర్బన్: కార్పొరేట్ సామాజిక బాధ్యతా కార్యక్రమంలో భాగంగా కరూర్ వైశ్యా బ్యాంక్ ప్రతినిధులు ఐదు ఆల్ట్రా వాటర్ ఫిల్టర్లను కలెక్టర్ నాగలక్ష్మికి సోమవారం అందజేశారు. రూ.94,400 విలువ చేసే ఈ ఫిల్టర్లలో నవోదయ పాఠశాలలకు-3, అటవీశాఖ ఆధ్వర్యంలోని నగర వనానికి ఒకటి, చీపురుపుపల్లి బాలుర హాస్టల్‌కు ఒకటి కేటాయించారు. కార్యక్రమంలో సీపీఓ పొదిలాపు బాలాజీ, ఎల్‌డీఎం ఎ.శ్రీనివారావు, నాబార్డు డీడీఎం నాగార్జున, కరూర్ వైశ్యాబ్యాంకు ఏజీఎం ఎన్.రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.